జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, మార్చి 28 2024 పేజీలు : 6



## పటిష్టమైన ప్రణాళికతో
# పార్లమెంట్ ఎన్నికలు

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేల పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు.
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో జిల్లా ఎస్పీ సమావేశం.

2లో..

సిరిసిల్ల టౌన్: మార్చి 27(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా వచ్చిన సిఐఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులపై సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు



## రాజన్న ఆలయంలో
# శివ కళ్యాణ మహోత్సవాలు

వేములవాడ, మార్చి 27, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో శివ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయంలోని స్వామి వారి కళ్యాణ మండపంలో ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ నేతృత్వంలో అర్చకులు స్వస్తి పుణ్యహవాచనంతో ఉత్సవాలు వేదమంత్రాలతో ప్రారంభమయ్యాయి పంచగవ్య మిశ్రణము, దీక్షాధారణము, బుత్విక్ వరణము, మంటప ప్రతిష్ట, గౌరి ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, అంకురార్పణ, వాస్తు హోమం, అగ్ని ప్రతిష్టతో పాటు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పాటు వేదపారాయణములు, పరివార దేవతార్చనలు నిర్వహించారు. గురువారం అభిజిత్ లగ్న సుముహుర్తమున శ్రీ స్వామివారి శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. గురువారం జరిగే శివ కళ్యాణాన్ని తిలకించేందుకు చైర్మన్ చాంబర్ ముందు ప్రత్యేకంగా కళ్యాణ మంటపం ఏర్పాటు చేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. గోపురాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే ప్రత్యేకంగా చలువ పందిళ్ళు, తాగునీటి సౌకర్యం కల్పించారు.

---



# పెట్రోల్ బంకుల్లో.... ప్రమాణాలకు నామాలు

- సిబ్బంది కొరత... ధనార్జనే ధ్యేయం
- మూలకుపడ్డ ఉచిత గాలి కంప్రెషర్లు
- కానరాని కనీస సౌకర్యాలు, సేవలు
- మంచినీటి సౌకర్యం లేని బంకులెన్నో
- అధికారుల పర్యవేక్షణ పడకేసింది

గంభీరావుపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) :ఓవైపు పెట్రోలు కల్తీ ... మరోవైపు కొలతల్లో తేడాలు...సిబ్బంది కొరత,అంతేకాకుండా కనీస సౌకర్యాలు, కల్పించడంలో పెట్రోల్ బంకుల నిర్వాహకులు ఇష్ట రాజ్యమేలుతున్నారు. గంభీరావుపేట మండలంలోని పెట్రోలు బంకులలో వాహనదారులకు మిగతా 2లో..



# ప్రభుత్వ వాహనం పర్సనల్ పనులకు

### పొలంలో చూసేందుకు ప్రభుత్వ వాహనంలో వచ్చిన శానిటరీ ఇన్స్పెక్టర్

కోనరావుపేట మార్చి 27 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపాలిటీ లో పనిచేస్తున్న ఓ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభుత్వం కేటాయించిన వాహనంలోనే తన పొలంలో తరుచూ చూడడానికి వస్తున్నాడు. వివరాలలోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి సత్యనారాయణ సిరిసిల్ల మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే తన స్వగ్రామం మిగతా 2లో..

# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులపై ప్రత్యేక దృష్టిసారించాలి
- ఉపాధి కూలీలు, కార్మికుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- వడదెబ్బకు గుర్రైన వారికి సకాలంలో చికిత్స అందించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, మార్చి 27, (ప్రజాజ్యోతి): వేసవి కాలం నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వేసవికాలం ముందు జాగ్రత్త చర్యలపై అన్ని శాఖల అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్య మిగతా 2లో..

## ప్రభుత్వ వాహనం పర్సనల్ పనులకు

మొదటిపేజీ తరువాయి

అయిన నిమ్మపల్లీలో తనకు కొంత వ్యవసాయ పొలం ఉండగా దానిని పర్యవేక్షించడానికి ప్రతిరోజు ప్రభుత్వం కేటాయించిన మున్సిపల్ వాహనం అయిన బొలోరో లోనే వచ్చి పొలం మరియు గ్రామంలో తిరుగుచున్నాడు. తరచు గ్రామాల్లో ప్రభుత్వ వాహనం కనిపించడంతో గ్రామంలో ఏం జరుగుతుందని సిరిసిల్ల వాహనం వచ్చి నిమ్మ పెల్లిలో తిరగడం ఏంటని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు ఆరా తీయగా మన గ్రామానికి చెందిన భీమనపల్లి పుండరీకం కొడుకే సిరిసిల్ల మున్సిపాలిటీలో ఉద్యోగం చేస్తున్నాడని ఆయన అదే వాహనంలోనే తరచూ నిమ్మపల్లికి వస్తు పోతూ పొలంను చూసుకుంటున్నాడని తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగి అయినంత మాత్రాన ప్రభుత్వం కేటాయించిన వాహనాన్ని తన వ్యక్తిగత పనుల కోసం వాడడం ఏంటని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వాహనాన్ని పర్సనల్ పనుల కోసం ఉపయోగించవచ్చునా లేదా సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆ అధికారి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పటిష్టమైన ప్రణాళికతో పార్లమెంట్ ఎన్నికలు



మొదటిపేజీ తరువాయి

సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం సాయుధ బలగాలును క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిగా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని,సమస్యాత్మక గ్రామాలపై,ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా, సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు.అనంతరం ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు,చెక్ పోస్ట్ లు, జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితుల గురించి సిఐఎస్ఎఫ్ అధికారులకు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచారి, సి.ఐ సధన్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కుమార్, సిఐఎస్ఎఫ్ అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## అంజన్న హుండీ ఆదాయం 1 కోటి 11 లక్షలు

మల్యాల, మార్చి 27 (ప్రజాజ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 27 వ తేదీ బుధవారం రోజున రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు 48 రోజులవి 12 హుండీలు విప్పి లెక్కించగా 1,11,07,329 రూ నగదు,74 గ్రాముల మిశ్రమ బంగారం,5 కిలో 500 గ్రాముల మిశ్రమ వెండి,40 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా తెలిపారు.కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, జి సంజీవరెడ్డి ఉప కమిషనర్ దేవాదాయ శాఖ వరంగల్,ఏఈఓ అంజయ్య,సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ,సునీల్,ఎఎస్సై శ్రీనివాస్,రమణారెడ్డి ఆలయ సిబ్బంది రాజరాజేశ్వర సేవ సమితి సభ్యులు మరియు హోంగార్డ్స్ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో... ప్రమాణాలకు నామాలు

మొదటిపేజీ తరువాయి..

తిప్పలు తప్పడం లేదు.పెట్రోలు బంకుల్లో ఎక్కడా నిబంధనలు పాటించిన దాఖలాలు కనిపించడం లేదు.త్వరగా గమ్యం చేరాలనే వినియోగదారుడి ఆరాటం...అవగాహన లోపం... బంకుల యాజమాన్యాలకు కలసివస్తోంది. ఇదే కల్తీకి...నిబంధనలు పాటించకపోవడానికి ఊతమిస్తోంది.గంభీరావుపేట మండల కేంద్రంలోని ఓ పెట్రోలు బంకులో వాహనాల టైర్లకు గాలి కొట్టే యంత్రం కనిపిస్తుంటుంది. తీరా అక్కడికి వెళితే... గాలి కొట్టే కంప్రెషర్ పనిచేయదు..సిబ్బంది లేరని..గాలి కొట్టడం కుదరదని అక్కడి సిబ్బంది చెబుతారు. మరికొన్ని బంకుల్లో గాలికొట్టే యంత్రాలే కనిపించవు. రహదారిపై ఉన్న బంకుల వద్ద గాలి కొట్టే యంత్రాలు ఉన్నా...సమీపంలో షెడ్ల కింద టైర్లకు పంక్చర్లు వేసే వారి వైపు చూపిస్తారు. అక్కడికి వెళితే వారు ఎంత చెబితే అంత వదిలించుకోవాలి. ఇదీ పెట్రోలు బంకుల వద్ద వినియోగదారుల పరిస్థితి. వాస్తవానికి బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలే కాదు. వాహన చోదకుడికి అవసరమైన ఎన్నో రకాల సేవలు అందుబాటులో ఉండాలి. అత్యవసర, అనారోగ్య సమయాల్లో ప్రథమ చికిత్స కిట్లు ఉంచాలి. పెట్రోల్ నాణ్యత నిర్ధారణకు 'పేపర్ ఫిల్టర్ టెస్ట్' చేయాలి. మరుగుదొడ్లు, వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచాలి. వాహనాల టైర్లకు ఉచితంగా గాలి ఎక్కించాలి..ఇవన్నీ ఫిల్లింగ్ స్టేషన్ల (పెట్రోల్ బంకులు)లో తప్పనిసరి. కానీ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. కొన్ని బంకుల్లో అయితే కనీసం మంచి నీరు కూడా దొరకదు. పెట్రోల్ పోయించుకొని క్షణాల్లో ముందుకెళ్లాల్సిందే. లేకుంటే అక్కడి సిబ్బంది చిందులేస్తారు. 'ఇష్టముంటే పెట్రోల్ వేయించుకోండి..లేకుంటే వెళ్లిపోండి' అంటూ హుకుం జారీచేస్తారు. పెట్రోల్ బంకుల నిర్వహణ నిబంధనల విషయం చాలామందికి తెలియదు. అక్కడి సిబ్బందికి కూడా అవగాహన లేదు. ధనార్జనే ధ్యేయంగా బంకు యాజమాన్యాలు ఈ నిబంధనలేవీ పాటించడం లేదు. అధికారులు కూడా తూతూమంత్రపు చర్యలకే పరిమితమవుతుండడంతో బంకుల యాజమాన్యాల దోపిడీకి హద్దే లేకుండా పోతోంది.

**దాహం కేకలు**

ప్రధానంగా బంకుల వద్ద తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఎక్కడా శుభ్రత పాటించిన దాఖలాలు లేవు. సాధారణ నీటినే ట్యాంకర్లలో వేసి చేతులు దులుపుకుంటున్నారు.





మినరల్ వాటర్‌ను కొన్ని బంకులే అందుబాటులో ఉంచుతున్నాయి. మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నవి కొన్నే. అవి కూడా వాహన చోదకులకు ప్రవేశం ఉండదు. నిబంధనల మేరకు నిర్మించిన యాజమాన్యాలు సొంత అవసరాలకు, సిబ్బందికే ఉపయోగిస్తున్నాయి. ఎవరైనా అత్యవసర సమయాల్లో అడుగుతుంటే బయటికి వెళ్లిపోండి అంటూ అక్కడున్న సిబ్బంది బదులిస్తున్నారు. టైర్లకు ఉచితంగా గాలి కొట్టాల్సి ఉన్నా...కేవలం కొద్ది బంకుల్లోనే అమలవుతోంది.

**తనిఖీల ఊసే లేదు**

వాస్తవానికి ఏరోజుకారోజు బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ ధరలను ప్రదర్శించాలి. పెట్రోల్, డీజిల్‌లో నాణ్యత కొరవడితే ఏ అధికారికి ఫిర్యాదు చేయాలి? ఎవరిని సంప్రదించాలి? వంటి ఫోన్ నంబర్ల వివరాలు నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ కొద్ది బంకుల్లోనే ఇటువంటివి పాటిస్తున్నారు. వాస్తవానికి తమ పరిధిలో ఉండే బంకులను తూనికలు కొలతల శాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది నిత్యం తనిఖీ చేయాలి. సంబంధిత ఆయిల్ కంపెనీ ప్రతినిధి సైతం సందర్శిస్తుండాలి. పెట్రోల్, డీజిల్ నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తుండాలి. కానీ ఇవేవీ జిల్లాలో జరగడం లేదు. అసలు తనిఖీలే ఉండవు. ఎక్కడైనా ఆరోపణలు వచ్చినా... వాహనదారుల నుంచి ఫిర్యాదులు వచ్చినా అధికారులు హడావుడి చేస్తున్నారు. తరువాత ఆ మాటే మరిచిపోతున్నారు. అసలు జిల్లాలో తూనికలు, కొలతల శాఖ ఒకటి ఉందన్న విషయమే తెలియడం లేదు. బయటకు సిబ్బంది కొరత అని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కానీ నెలనెలా మామూళ్లు అందడం వల్లనే చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**ఆరు రకాల సేవలు తప్పనిసరి**

బంకుల వద్ద ఆరు రకాల సేవలు అందుబాటులో ఉండాలి. లేకుంటే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవచ్చు. వినియోగదారుడికి ఇబ్బందులు తలెత్తితే డీలర్‌షిప్ కూడా రద్దు చేసే అవకాశముంది. కానీ ఈ సేవలపై వినియోగదారులకు అవగాహన ఉండడం లేదు.

1. పెట్రోల్, డీజిల్ నాణ్యతను సరిచూసుకోవచ్చు. బంకుల వద్ద ఫిల్టర్ పేపర్ టెస్ట్ అందుబాటులో ఉంచాలి. ఆ పేపరుపై రెండు మూడు చుక్కలు పెట్రోల్ వేస్తే అది ఆవిరైపోతే నాణ్యత కలిగినదిగా గుర్తించవచ్చు. అదే మరకలుగా మిగిలిపోతే కల్తీ జరిగినట్టు నిర్ధారించవచ్చు.
2. సాధారణంగా పెట్రోల్ బంకులకు సమీపంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. అటువంటి సమయంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అవసరం. అందుకే బంకుల వద్ద తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలి.
3. అత్యవసర, అనారోగ్య సమయాల్లో సమాచారం అందించేందుకు బంకుల వద్ద ఫోన్ అందుబాటులో ఉంచాలి. అటువంటి పరిస్థితుల్లో వచ్చిన వారికి అన్నివిధాలా అండగా నిలవాలి.
4. దూర ప్రాంత ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు, స్నానపు గదులు అందుబాటులో ఉంచాలి. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చూసుకునే బాధ్యత యాజమాన్యాలదే.
5. దాహంతో వచ్చేవారికి తప్పకుండా నీరందించాలి. ఇందుకుగాను పరిశుభ్రమైన వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటుచేయాలి. ప్రయాణికులు, వాహన చోదకుల దాహార్తిని తీర్చడమే కాకుండా నీరు బయటకు తీసుకెళ్లేందుకు అవకాశమివ్వాలి.
6. వాహనాలకు సంబంధించి టైర్లకు గాలిని ఉచితంగానే కొట్టాలి. ఇందుకు ఎటువంటి రుసుం తీసుకోకూడదు. ఎక్కడైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే యాజమాన్యం చర్యలకు ఉపక్రమించాలి. కానీ సిబ్బంది కొరత సాకుగా చూపుతోనో... యంత్రం సరిగా పనిచేయదనే పేరుతోనో ఎక్కడా గాలిని ఉచితంగా కొట్టే అవకాశం ఉండడం లేదని పెట్రోల్ బంకుల్లో క్రమం తప్పకుండా అధికారులు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు కనీస సౌకర్యాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి..

పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు, కార్మికులు ఉదయం పూటనే పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి పనులు చేసే చోట తగిన వసతులు కల్పించాలని సూచించారు. జన సంచారం ఎక్కువ ఉన్నచోట విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని తెలిపారు. పశువులు, పక్షులు, వన్యప్రాణులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే ఉదయము సాయంత్రం పూట ప్రజలు బయటకెళ్లాలని పేర్కొన్నారు. ఒకవేళ వెళ్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బయటకు వెళ్లే సమయంలో విద్యార్థులు, ప్రజలు వాటర్ బాటిల్, టవల్ తప్పనిసరి తీసుకెళ్లాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే చికిత్స నిర్వహించి హాస్పిటల్ కు తరలించాలని ఆదేశించారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది విస్తృతంగా పాఠశాలల తోపాటు ఉపాధి కూలీలకు, గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఎక్కడికక్కడ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన సేవలందించాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, కండక్టర్లు, డ్రైవర్లు, ప్రయాణికుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. బస్సుల్లో ప్రాథమిక చికిత్స అందించే కిట్లను అందుబాటులో



ఉంచాలని సూచించారు. స్టోన్ క్రషర్లు, గ్రానైట్ పరిశ్రమలు, ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందితోపాటు అన్ని రకాల మందులు ఉండేలా చూడాలని చెప్పారు. జంతువులు, పక్షులను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని, ప్రతి ఇంట్లో వాటికి ఆహారము, నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎండలో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య పరిరక్షణపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి..**

వేసవికాలం నేపథ్యంలో ప్రజలంతా తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గుతుండడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో ప్రజలంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. మరమ్మత్తులు, లీకేజీలు ఉన్నచోట ముందుగా ప్రకటించి నీటి సరఫరాను నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో అధికారులు తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. మరమ్మత్తులు ఉన్నచోట వెంటనే పనులు పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. వేసవికాలం నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, డీపీఓ రవీందర్, డీఆర్డీఓ శ్రీధర్, సిపిఓ కొమురయ్య, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, డీఎఫ్ఓ నర్సింగరావు, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, సిసిఎస్ ఏసిపి కాశయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రంపేట కాంగ్రెస్ కమిటీ నియామకం

సిరిసిల్ల, మార్చి 27, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పరిధిలోని చంద్రంపేట 12వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, వార్డు ఇంచార్జీ గోనె ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నూనె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కత్తెరపాక ఎల్లయ్య, సుంకోజు రాజు, ప్రధాన కార్యదర్శిగా కోడం నాగభూషణం, కార్యదర్శులుగా ఎర్ర నర్సయ్య, సుల్తాన్ బాలరాజు, సహాయ కార్యదర్శిగా కోలాకానీ ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా మచ్చ ఎల్లయ్య, కోశాధికారిగా శ్రీరామ్ లచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎల్లంకి ప్రసాద్, ఆర్ముఖం వెంకటేశం, కత్తెరపాక రాజు, నర్మేట లక్ష్మణ్, మ్యాన పద్మనాభం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మ్యాన సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తడక వెంకటేశం, చేనేత సెల్ పట్టణ అధ్యక్షులు గుడిసెట్టి బాలరాజు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి కలీం, బీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పునీటి రవి, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు నర్మెట శంకర్, వేముల రాములు, మ్యాన రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాల్వశ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 27: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన సిరికొండ పోచాలు ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడుగా జన వీణ సదయ్య మంగళవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు వీరి వెంట మాజీ ఎంపీటీసీ పోచాలసదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దుపల్లి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో అక్రమ సైన్ బోర్డులు, హోర్డింగ్ ల తొలగింపు

గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి): రామగుండం కార్పొరేషన్ లో కార్పొరేషన్ అధికారులు అక్రమ అక్రమ సైన్ బోర్డులు, హోర్డింగ్ లను కూల్చివేశారు.బుధవారం స్థానిక శ్రీ నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ లలో రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న సైన్ బోర్డులు, హోర్డింగ్ లు, విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన బోర్డులను, ఆక్రమణలను తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు ఆక్రమణల తొలగింపు పనులు పర్యవేక్షించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు తడి ఆరిపోకుండ నీరు అందిస్తాం

జగిత్యాల టౌన్, మార్చి 27 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రబీ సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ లో ప్రణాళికలు రూపొందించకుండ ఎస్ఆర్ఎస్పీ నీటినీ తరలించడంతో సాగునీటి సమస్య తలెత్తిందని అన్నారు. ఎస్ఆర్ఎస్పి నుండి 10 టీఎంసీల నీరు తరలించడంతో సమస్య తలెత్తిందని అన్నారు. సాగునీటి సమస్యకు నైతికంగా బీఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు తడి ఆరిపోకుండా చివరి వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నీరు విడుదల చేస్తోందని తెలిపారు. రైతుల్లో ఆందోళన చెందేలా హరీష్ రావు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని 2023 జనవరితో పోల్చితే 2024 జనవరిలో 10-20 మిలియన్ల విద్యుత్ అధికంగా వినియోగం పెరిగిందని అన్నారు. గత



ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పులపై వడ్డీ రాయితీ పూర్తిగా ఎత్తివేసిందని అన్నారు. పంట రుణాలకు సంబంధించి రైతులపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దని రైతులు చెల్లించవలసిన రుణాలకు ప్రభుత్వం పూచీకత్తుగా ఉంటు రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతామని తెలిపారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం రైతులు పంట రుణాల చెల్లింపులపై రైతులు ఆందోళన చెందవద్దు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని పంటల బీమా పథకం అమల్లోకి తీసుకురావడంతో పాటు రైతులు చెలించాల్సిన ప్రీమియం సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. మెట్ పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీ అమ్మకానికి 51 శాతం పెట్టింది టీడీపీ బిజెపి మిత్ర పక్షం చక్కెర ఫ్యాక్టరీనీ బిజెపి ఎంపి గోకరాజు గంగరాజు కొనుగోలు చేశారు. ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా మూతపడింది . ప్రతి శాసన సభ సమావేశంలో చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తిన అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న కాలంలో సారంగాపూర్ చక్కెర కర్మాగారం మూతబడిందని గుర్తు చేశారు. ఎవరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారో రైతులకు ఏ పార్టీ ఎం చేసింది అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీగా చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని శ్రీధర్ బాబు చైర్మన్ గా కమిటీ వేసినం కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ ఐదేళ్లలో ఎమీ చేయని అరవింద్ మరో సారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం చేయించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# గత పాలకుల వైపల్యామే కరువు కారణం

ఇల్లంతకుంట మార్చి 27 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూ0పల్లి రాఘవ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రోజున టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు మాట్లాడుతూ కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని అన్నారు. ఈ కరువుకు కారణం గత పాలననే ప్రాజెక్టుల గత ఏడాది మార్చి ఫోటో, ఇప్పటి ఫోటో చూపిస్తున్నారు. ఎన్నికల ముందు మీరే పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయా గుండెమీద చెయ్యేసి చెప్పండి.. మేటిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులు బాగుండి. ఈ రోజు వాటిలో నీళ్లుంటే ఈ ఈరోజు కరువు వచ్చేదా మీ కమీషన్ల కక్కుర్తితో లక్షకోట్ల ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయి..గత సెప్టెంబర్ నుండి వర్షాలు లేవు మా గ్రామాలకు 25వేల ఎకరాలకు నీళ్లు అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా ఇస్తామని ఇవ్వలేదని అని అన్నారు.రంగనాయక్ సాగర్ నీటితో మా పొలాలను తడిపి పచ్చదనం తెస్తా అని చెప్పి ఎన్ని సంవత్సరాల నుండి మభ్యపెట్టారో తెలియదా? అప్పుడు మీ దొరలకు గులాం గిరి చేయడమే.. నేడు కూడా ఆ దొరల మాటలు వల్లెవేసే బానిసలుగానే ఉన్నాయి మీ చేష్టలు.. ప్రాజెక్టుల విధ్వంస కారకులు మీరే.. ఆర్థిక విధ్వంస కారకులు మీరే మీరు చేసిన విధ్వంసం సరిపెట్టడానికి, పాలనను గాడిలో పెట్టడానికి సమయం పడుతుంది.. త్వరలో మీదాక వస్తుంది తొందరపడొద్దు.. ప్రజలను మభ్యపెట్టడానికి తప్పుదోవ పడుతున్నారు.. అబద్ధాలు నిజాలుగా, నిజాలు అబద్ధులుగా మలిచి రక్తికట్టిస్తున్నారు.. ఇకనైనా ప్రజలకు నిజాలు చెప్పండి.. గౌరవం అయిన దక్కుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బదుగు లింగం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ రాజేశం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జమాల్ కందికట్కూర్ మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్ మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు తట్ల వీరేశం బాబు వెంకటేశం దాసు మధు తదితరులు పాల్గొన్నారు .



# కాంట్రాక్టు కార్మికుల పని వేళలల్లో మార్పులు చేయండి

**సింగరేణి ఆర్జీవన్ జిఎంకు ఐ ఎఫ్ టి యు వినతి**

గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి) ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న విజ్ఞప్తి చేశారు.బుధవారం యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఆర్ జీవన్ జీఎం కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల వడదెబ్బలకు గురి అవుతున్నారని వాపోయారు. సివిక్, సివిల్ తదితర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎండల వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు.




వీరికి సరైన వైద్యం అందించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని వినతి పత్రంలో ఆరోపించారు.ప్రతి సంవత్సరం కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు యాజమాన్యం వేసవి కాలం పని వేళలు మార్పులు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సానుకూలంగా స్పందించి పనివేళలలో వెంటనే మార్పులు చేయాలని, కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యా బారిన పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో సింగరేణి యాజమాన్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వడదెబ్బ బారిన పడకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని, మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్స్, టవల్స్ తదితర మౌలిక సదుపాయాలు,సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్,ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఎస్ సి సి డబ్ల్యూ ఆర్ జి వన్ డివిజన్ నాయకులు సాయి,కే మల్లేశ్, శేఖర్ ఉన్నారు.

# బిజెపి పట్టణ శక్తికేంద్రం,బూత్ అధ్యక్షుల సమావేశం

సుల్తానాబాద్ మార్చ్ 27( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టణ శక్తికేంద్రం, బూత్ అధ్యక్షుల సమావేశం సుల్తానాబాద్ పట్టణంలోని సాయిరామ్ గార్డెన్ లో బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ప్రభారి అరుముళ్ళ పోషం హాజరై మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ టికెట్ ఇవ్వడం జరిగిందని శక్తి కేంద్రం,బూత్ కమిటీల అధ్యక్షులు వారి బూత్ లలో ప్రతి ఓటరుకు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అలాగే 3వ సారి నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ శక్తికేంద్రం ఇంచర్జ్ లుగా గజభింకర్ పవన్, ఏలవేణి తిరుపతి, పంతంగి శ్రీకాంత్ వల్స సాయి కిరణ్, బుర్ర సతీష్ గౌడ్ నియమించడం జరిగింది. ఈకార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పార్లమెంట్ విస్తరక్ స్వామి, దళితమోర్చ కో కన్వీనర్ ఈర్ల శంకర్, జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు ఎస్ ఎన్ స వనజా, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ, ఉపాధ్యక్షురాలు మాటూరి లత, కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, కందునూరి మనోహర్, ఏలవేని కుమార్, మేకల రమేష్, గెల్లు కుమార్, అమ్ముల కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ మార్చి 27(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామానికి చెందిన పోతుగల్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు వివాహం సిద్దిపేటలోని తాడూరి బాలగౌడ్ గార్డెన్ లో బుధవారం రోజు జరిగింది. బిఆర్ఎస్ నాయకులు కస్తూరి శ్రీనివాస్ రెడ్డి సోదరుడి వివాహం బూరుగుపల్లి లావణ్య గార్డెన్ లో జరుగగా ఇట్టి వివాహాలకు హాజరై నూతన వధూవరులను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,మాజీ సర్పంచులు దమ్మ రవీందర్ రెడ్డి,కృష్ణ,బైరి శ్రీనివాస్, శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి వెంకట స్వామి కట్ రెడ్డి పాల్గొన్నారు.

## పుట్ ఫాత్ ను ఆక్రమించిన పండ్ల వ్యాపారి

**ఫుట్ ఫాత్ అక్రమ నిర్మాణం పై అడిగిన అధికారుల పై పండ్ల వ్యాపారి దురుసు ప్రవర్తన**



సిరిసిల్ల టౌన్: మార్చి 27(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఓ పండ్ల వ్యాపారి ఫుట్ ఫాత్ ను ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేపట్టాడు. పాదాచారులు నడిచే ఫుట్ ఫాత్ టైల్స్ ను పగలగొట్టి ఎటువంటి పరిమిషన్ లేకుండ నిర్మాణం చేపట్టాడన్ని మండల కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది అడ్డుకున్నారు. దింతో ఆ పండ్ల వ్యాపారి గ్రామ పంచాయతీ సిబ్బంది పై అధికారుల పై దురుసు గా ప్రవర్తించాడు.ఫుట్ ఫాత్ ను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని ఆపాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రిని కలిసి అభినందించిన కొమిరెడ్డి సోదరులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 27 ( ప్రజా జ్యోతి) :ముత్యంపేట నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించడంలో భాగంగా ప్రభుత్వం జరుపుతున్న కసరత్తుపై ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు సెక్రటేరియట్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి ప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతూ అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చక్కర పరిశ్రమనుతెరిపించడంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా ఈ సంవత్సరం చివరి వరకు తెరిపించి తీరుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరగా సానుకూలంగా స్పందించారని కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు. కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, పార్టీ కార్యకర్తలు న్యాయ సలహాల కోసం తమను సంప్రదించాలని ఈ సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్ కోరారు. వారితో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రామగుండం లో అభివృద్ధి పేరుతో విధ్వంసం

**క్వార్టర్ల కూల్చివేతను ఆర్జీ-1 జియం విరమించుకోవాలి**



గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి) గోదావరిఖని లో పదిరోజులుగా పాలకులు, అధికార యంత్రాంగం రోడ్డు వెడల్పు అభివృద్ధి పనుల పేరుతో సామాజిక విధ్వంసానికి పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పలు ట్రేడ్ యూనియన్ నాయకులు ధ్వజమెత్తారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల వారు మాట్లాడారు.రోడ్డు వెడల్పులకు పట్టణాభివృద్ధికి తాము సహకరిస్తామని, జన నివాస ప్రాంతాలైన సింగరేకి క్వార్టర్లను తొలగించాలనే దుర్చర్యలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, సర్క్యూలర్లు లేకుండా చట్ట విరుద్ధంగా కూల్చివేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా సింగరేణి ఆర్జీ 1 జీయం 72 క్వార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను, ప్రయోజనాలను రక్షించాలని, లేని పక్షంలో ఐక్య కార్మిక పోరాటాలను నిర్మించి తిప్పికొడతామని హెచ్చరించారు.పార్లమెంటు ఎన్నికల వేళ ఎలాంటి ప్రారంభోత్స వాలు. శంకుస్థాపనలకు అనుమతి లేకున్నా రామగుండం ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో, కాంగ్రెస్ నాయకులను ఉసిగొల్పుతూ అనధికారికంగా మున్సిపల్ మేయర్, కమీషనర్ లను చంకలో పెట్టుకుని కూల్చివేస్తున్నారని మండి పడ్డారు.ప్రజలను భయభ్రాంతులకు గురిచేసస్తూ ఎన్నికలను ప్రభావితం చేయాలని చూస్తున్నారన్నారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ కు, రిటర్నింగ్ ఆఫీసర్ కు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రధాన చౌరస్తా రోడ్డు వెడల్పు రెండు వైపులా చేయకుండా కేవలం సింగరేణి కార్వర్ల ఇండ్లు అలుసుగా దొరికాయని ఒక వైపే తొలగించాలనుకోవడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమన్నారు.రామగుండం మున్సిపాలిటీలో పాలక వర్గ తీర్మాణం లేకుండా, కనీసం స్టాండింగ్ కౌన్సిల్ అనుమతి లేకుండా, టౌన్ ప్లానింగ్ యోచన మాస్టర్ ప్లాన్ లేని మున్సిపల్ ఆర్ జెడి వరంగల్ అనుమతి లేకుండా, సిడిఎంఏ దృష్టిలో లేకుండా ఈ ఏకపక్షమైన జబర్దస్తీ ఏందీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణి ఆర్జీ-1 జిఎం కనీసం కార్మికులను సంప్రదించకుండా ఏకపక్షంగా ఇళ్లు ఖాళీ చేయమని, వేరే దగ్గర పాడుబడిన క్వార్టర్ లను అలాట్మెంట్ నిర్ణయించడం కార్మికుని కౌన్సిలింగ్ హక్కును నిరాకరిచడమే అని, తొలిగించాలనుకుంటున్న ఇండ్లలో దాదాపు 90శాతం ఇండ్లు డిపెండెంట్ క్వార్టర్లు అని, డిపెండెంట్ క్వార్టర్లను మార్చరాదనే సింగరేణి సర్క్యులర్స్ కు విరుద్ధమని దుయ్యబట్టారు.న్యాయం కోసం కనీసం కోర్టు మెట్లు కూడా ఎక్కకుండా సింగరేణి రూ.లక్షల రూపాయలు ఖర్చు పెట్టి మూడు కోర్టులలో (జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా జడ్జి వద్ద) కేవియట్ పిటిషన్ (చెప్పుకునే అవకాశం లేకుండా ఎలాంటి ఇంటిరియమ్ స్టే ఆర్డర్ రాకుండా ముందస్తు పిటిషన్) వేయడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.తక్షణమే క్వార్టర్ల కూల్చివేత నిర్ణయాన్ని అర్జీ 1 జీయం ఉపసంహారించుకావాలని డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు తుమ్మల రాజా రెడ్డి, హెచ్ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ, బిఎంఎస్ నుంచి ఆకుల హరిన్, ఐఎఫ్ టీయూ నుండి కృష్ణ, నరేష్, నాయకులు తోట వేణు,నంబయ్య, రామ స్వామి, దేవయ్య, జెర్సన్ రాజు, మాజీ కార్పొరేటర్ తోట అనసూర్య, కనకమ్మ, సరిత పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బూటకపు మాటలను, బిజెపి మత చిచ్చు మాటలను నమ్మకండి

**మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ముస్తాబాద్ మార్చి 27(ప్రజాజ్యోతి); రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ సర్కార్ చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని దానివల్ల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనుగడ ఉండదేమో అని కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇవ్వట్లేదు అంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏరియల్ వ్యూ అంటూ హెలికాప్టర్ లో తిరగడం తప్ప రైతులకు నష్టపరిహారం అందించిన పాపాన పోలేదు అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వడగళ్ల వానకు పంటలు నష్టపోయాయి అని తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే ఎంత మేరకు పంట నష్టపోయిందో సర్వే చేపించి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తాము అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుంది మా ప్రభుత్వం అన్నారు.ప్రజలారా దయచేసి బీఆర్ఎస్ బూటకపు మాటలను,బిజెపి మత చిచ్చు మాటలను నమ్మకండి 100 రోజుల ప్రజాపాలనను చూసి మీ విలువైన ఓటును వినియోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్ చీకోడు, మోర్రయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు,కొప్పు రమేష్, కుమార్,సీనియర్ నాయకులు వెల్మల రాంరెడ్డి,ఉచ్చిడి బాల్ రెడ్డి,మాదాసు అనిల్, కరుణాకర్,వేణురావు,శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 31న పెద్దంపేటలో సదస్సు

గోదావరిఖని, మార్చి 27 (ప్రజా జ్యోతి): అంతర్గాం మండల పెద్దంపేట గ్రామం భగత్ సింగ్ భవన్ ఈ నెల 31న ఫాసిజానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు పీఎల్ వై రాష్ట్ర నాయకులు ఆరు మూల తిరుపతి, జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ తెలిపారు.బుధవారం గోదావరిఖని ఐ ఎఫ్ టీయు కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం(పీఎల్ వై) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫ్యాసిజం పెరిగిపోతుందని, ప్రశ్నించే గొంతులను ఉప చట్టాల కింద నిర్బంధిస్తూ జైల్ లో పెడుతున్నారని మండి పడ్డారు .అడుగడుగునా అణచివేత, అనేకమంది మేధావులపై దాడులు నిర్వహిస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి యువతకు ఎలాంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని విమర్శించారు.హిందు మతం పేరుతో, రాముడి పేరుతో మందిరాలు నిర్మిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మరోసారి అధికారంలోకి రావాలని నరేంద్ర మోడీ తహ తహ లాడుతున్నారని ఆక్షేపించారు.గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. సంవత్సరానికి కోటీ ఉద్యోగాల మాట ఏమైందని ప్రశ్నించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసీజానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు .పెద్దంపేట గ్రామంలోని భగత్ సింగ్ భవన్ లో ప్యాసిజానికి వ్యతిరేకంగా జరిగే సదస్సులో యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు .ఈ సమావేశంలో నాయకులు ఈదునూరి బాబు, సమ్మెట తిరుపతి,టి బాలకృష్ణ, దూలం సతీష్,కాంపెల్లి మల్లేశం, సంతోష్ వెంకటేష్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలోకి సింగిల్ విండో డైరెక్టర్లు

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల టౌన్, మార్చ్ 27, ( ప్రజాజ్యోతి )కోరుట్లపట్టణంలో గల అతి పురాతనమైన మహదేవ స్వామి ఆలయ చైర్మన్ సింగల్ విండో డైరెక్టర్ పిట్టల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ వోలేపు రాజేష్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ రావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఎం ఏ నయిం, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, బోయినిపల్లి సత్యంరావు, ఆడెపు మధు, గుర్రాల ప్రవీణ్, మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, అక్బర్ సోగ్రాభి, అశోక్, కిషోర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## పిఎఫ్ తో ఉద్యోగులకు భద్రత

ప్రజా జ్యోతి / హుజురాబాద్ : ఏ రంగంలో పనిచేసే ఉద్యోగులైనా సరే పిఎఫ్ చెల్లిస్తే ఉద్యోగులకు భద్రత ఉంటుందని ఈపీఎఫ్ నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని పరకాల క్రాస్ వద్ద కల నాగార్జున డైరీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిఎఫ్ చెల్లించడం వల్ల ఒక ఉద్యోగి పిఎఫ్ ఎంత చెల్లిస్తారో సంస్థ కూడా తిరిగి అంతే చెల్లిస్తుందని దీనివల్ల ఉద్యోగికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరుసగా పది సంవత్సరాలు పీఎఫ్ చెల్లిస్తే వారికి భవిష్యత్తులో పెన్షన్ కూడా వస్తుందని అన్నారు. పిఎఫ్ చెల్లిస్తున్న ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన లేక సాధారణంగా మరణించిన రెండు లక్షల నుంచి 7 లక్షల 50వేల వరకు బీమా కూడా ఉంటుందన్నారు. పిఎఫ్ చెల్లింపుదారులకు లోన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, మూడు సంవత్సరాలు వరుసగా చెల్లిస్తే చాలా ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం నాగార్జున డైరీ లోని ఉద్యోగులు పిఎఫ్ చెల్లించడానికి అంగీకరించడంతో వారికి తోడ్పాటును అందిస్తూ నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తో పాటు డైరెక్టర్ గణేష్ రావు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ సిబ్బంది శ్రీనివాస్ శ్రీకాంత్, నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ తో పాటు డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తాం

**రాజన్న ఆలయ ఈఓ డి కృష్ణ ప్రసాద్**

వేములవాడ, మార్చి 27, (ప్రజాజ్యోతి):వేములవాడ రాజన్న ఆలయంలో జరిగే రాజన్న ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తామనిఆలయ ఈఓ డి. కృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో స్థానిక పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పరిచి భక్తుల భద్రత గురించి చేపట్టాల్సిన చర్యలను సూచించారు. శివ కళ్యాణ మహోత్సవమునకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున విస్తృతమైన ఏర్పాట్లు, త్రాగునీటి వసతి, క్యూలైన్లు, చలువ పందిర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఏఈఓ సంకేపల్లి హరికిషన్ పర్యవేక్షకులు అరుణ్ డి ఈ రఘునందన్, ఎడ్ల శివ, రామ్ కిషన్ రావు, నరేందర్ పాల్గొన్నారు.

## శివ కళ్యాణ ఏర్పాట్ల పరిశీలన



వేములవాడ, మార్చి 27, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరగబోయే శివ కళ్యాణం ఉత్సవం సందర్భంగా భక్తులకు సౌకర్యాలను క్యూలైన్లను బందోబస్తు చేయడం కొరకు స్థానిక టౌన్ ఇన్చార్జి, సిఐ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములతో కలిసి బుధవారం పరిశీలించారు. వారి వెంట వెంట ఎస్సై ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# ధరణి మూలంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులకు కారకులు ఎవరు?

**రెవిన్యూ అధికారులపై తిరుగుబాటు తప్పదు**
**ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**



కరీంనగర్,ప్రతినిధి: ధరణి లోపాల మూలంగా రికార్డుల్లో తమ పేరు లేకపోవడంతో నిరాశ కు గురై.. రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి ఫలితం లేకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతులకు కారకులు ఏవ్వరని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రశ్నించారు. బుధవారం ఆయన స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనగామ జిల్లాలో రఘుపతి అనే రైతు తన పొలం వివరాలు ధరణి రికార్డుల్లో లేకపోవడంతో అధికారుల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో ఆత్మహత్య కు పాల్పడ్డాడని తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లా ఖాజీపూర్ గ్రామంలో ధరణి లో తన పొలం భూమి చూపిస్త లేదని కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి చివరకు పని కాక పోవడంతో అక్కడే ఉన్న బెంచ్ ల మీద విషం తాగి అక్కడే చనిపోయిన సంఘటన గుర్తు చేశారు. ధరణి పాలసీ సమస్యల మూలంగా అనేక రైతు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నయన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కరీంనగర్ లో గతంలోనే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం మారింది కానీ సమస్యలు ఎక్కడివి, అక్కడే ఉన్నవని అన్నారు. ధరణి మూలంగా ఇరుక్కుపోయిన సమస్యలకు జిల్లా కలెక్టర్లు, తాసిల్దార్లుల దే బాధ్యత అన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు బాధ్యత తీసుకొని ధరణి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా ప్రతిపక్షాల ఫోన్లను టాపింగ్ చేసి వారిని పట్టుకున్న ప్రభుత్వం రైతులను గతంలో ఇబ్బందులు పేట్టిన జిల్లా కలెక్టర్లను రెవెన్యూ అధికారులను ఎందుకు ఉపేక్షిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు. గతంలో కరీంనగర్ లో పనిచేసిన కలెక్టర్ కర్ణన్ ధరణి సమస్యలపై ఫైల్ అందజేస్తే అన్నింటిని రిజెక్ట్ కొట్టార ని తెలిపారు. ఆయన పెండింగ్లో పెట్టిన ఫైల్స్ వివరాలు నా దగ్గర ఉన్నాయని వాటిని ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు మారింది ఇంకా ఆయనే ఉంటే బాగుండు అనే విధంగా రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఏసీబీ అధికారులు రెవెన్యూ అధికారులు మీద రైడ్ చేస్తే కోట్ల రూపాయలు, ఆస్తి పత్రాలు లభ్యం అవుతున్నాయని తెలిపారు. ధరణి అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా దోపిడి చేశారని చెప్పారు. ప్రజలు రెవిన్యూ అధికారులపై తిరుగుబాటు చేసే రోజులు వస్తున్నాయన్నారు. ఇలానే ఉంటే అధికారులపై ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కలెక్టర్లు చేసిన తప్పులకు వారిపై కూడా కేసులు పెట్టాలని కోరారు. ఐఏఎస్ అధికారులను ప్రశ్నించేవారు లేక ఇలా చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజామిత్ర తరపున కొరివి వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య ,సిగిరి శ్రీధర్, గజ్జల రవి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి వార్షిక ఉత్సవం

**అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**
**అష్టదిక్పాలకులకు బలిహరణ మహోత్సవం**





మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 27 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 28వ వార్షిక ఉత్సవ పండుగ కన్నుల పండగగా జరిగింది. బుధవారం ఆలయ వ్యవస్థాపకులు ,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే,బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు-సరోజనమ్మ దంపతుల అధ్వర్యంలో 1996 సంవత్సరంలో కల్వకుంట్లపాపా రావు-సత్తమ్మల జ్ఞాపకార్థం నిర్మించిన దేవాలయం అయ్యప్ప స్వామి ఆలయం ఈ ఆలయం నిర్మించి 28సంవత్సరాలు కావడంతో ప్రతి సంవత్సరం హోలీ సమయం లో ఉత్సవాలు నిర్వహిస్తారు.యజ్ఞ అర్చకులు నారబట్ల హరిప్రసాద్ శర్మ ల కరకములచే అలయం లో మూలవిరాట్ లకు పంచామృత అబిషేకాలు నిర్వహించి,108 పాదులతో ఆలయం లో ఉత్సవ మూర్తులు గణపతి,సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి,పంచముఖ అంజనేయస్వామి వారి విగ్రహలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం యజ్ఞం చేసి ,అష్టదిక్కుల్లో బలిహరణ కార్యక్రమం భాజా భజం త్రీలతో ఘనంగా నిర్వహించారు. సుగంద ద్రవ్యాలతో ఆలయ గోపురం కు అభిషేకం చేసి, యజ్ఞ పూర్ణహృతి చేశారు. స్వామి వారికీ ప్రత్యేక హరతులు ఇచ్చి ,భక్తులకు తీర్థప్రసాదాలుఅందచేశారు. అలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అలయకమిటీ అధ్యక్షుడు కోట బుచ్చిగంగధర్ ,నాయకులు ,పురుషోత్తం,గురుస్వాములు మంత్రి అంజయ్య, దోమ్మటి ప్రవిణ్, అంకతి భరత్ కుమార్, కున గోవర్ధన్, బోమ్మకంటీ గోఫి,చెపురిరాము,అవుట్ల లక్మణ్,చింతలవకుమర్,చిలమంతుల శివ కుమార్ ,బండారి మారుతి,అరె రమేష్, మాలోజీ శేషు, మనోజ్, చిన్నయ్య,అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మ భక్తులు, మహిళల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం





కరీంనగర్, మార్చి 27, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విభాగాలను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకే మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. పెయిడ్ న్యూస్ ను గుర్తించడంతో పాటు ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. సోషల్ మీడి యాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ శ్రీధర్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, డీఐఓ శివ రాములు, అధికారులు ఉష, సిబ్బంది శ్రీధర్, రాజ్ కుమార్ రాంబాబు,శ్రీధర్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష ఫీజు తగ్గించండి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్..**



ప్రజా జ్యోతి,కరీంనగర్, ప్రతినిధి: టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ లోని భాగ్యనగర్ లో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికేయుల సమావేశంలో టెట్ 2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లో ఒక పరీక్ష ఫీజు రూ200 వందలు ఉండే రెండు రాస్తే 400రూ మాత్రమే తీసుకోవడం జరిగిందని, అయితే త్వరలో జరిగే టెట్ పరీక్ష ఫీజు ఒకటి రాస్తే 1000 రూ, రెండు రాస్తే 2000రూ వరకు పెంచడం సమంజసం కాదన్నారు . పెంచిన ఫీజుల వల్ల నిరుపేద మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ఏ పరీక్ష రాసిన ఫీజు లేకుండా ఉచితంగా ఏర్పాటు చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఫీజులు పెంచడం సరికాదన్నారు. దీని ద్వారా అభ్యర్థులపై పెనుభారం పడుతుంది. కావున తక్షణమే టెట్ ఫీజు తగ్గించాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని , న్యాయం చేయలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఆదేశాలు ఇవ్వాలని లేని పక్షంలో విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**ఎన్నికల అధికారి కే విద్యాసాగర్ రావు**

వేములవాడ, మార్చి 27, (ప్రజాజ్యోతి): వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి కే విద్యాసాగర్ రావు తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించే ఎన్నికల ప్రక్రియకు బ్యాలెట్ పేపర్లతో పాటు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎన్నికల బరిలో 19 మంది సభ్యులు వివిధ పదవులకు పోటీ పడుతున్నారని, ఎన్నిక ప్రక్రియ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు నిర్వహిస్తామని, అదే రోజు ఫలితాల వెల్లడి ఉంటుందని ఆయన తెలిపారు.

## అర్చకులు పై దాడులు చేయడం అమానుషం

**శ్రీగురు దత్త యువజన బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ నారంభట్ల హరిప్రసాద్ శర్మ**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 27 ( ప్రజా జ్యోతి) దేవాలయాల్లో పని చేసే అర్చకులు పై దాడులు చేయడం సరైంది కాదని జగిత్యాల జిల్లా మెట్పల్లి పటణ శ్రీగురు దత్త యువజన బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ నారంభట్ల హరిప్రసాద్ శర్మ అన్నారు. బుధవారం పట్టణంలో అర్చక సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షు డు మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కాకినాడ శివాలయం లో అర్చకులపై జరిగిన అమానుష చర్యలకు కాలితో తన్నడం చెంపపై కొట్టడం లాంటి దుశ్చర్యలను వ్యతిరేకిస్తు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బ్ర హ్మ శ్రీ దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్ శర్మప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ మేడిపల్లి మోహన కృష్ణ శర్మ, కోశాధికారి బ్రహ్మశ్రీ మునుగోటి రవికుమార్ శర్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ప్రభుత్వ హాస్పిటల్ పోలీస్



సిరిసిల్ల టౌన్: మార్చి 27 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో వేములవాడ మండలం వర్దవెల్లి గ్రామానికి చెందిన మల్లీశ్వరి అనే పేషెంట్ కు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అత్యా అవసరం ఉండగా పేషెంట్ బంధువులు వాత్సల్య ఫౌండేషన్ సంప్రదించగా వెంటనే స్పందించి సభ్యులైన ఎం.తిరుపతి ఏరియా హాస్పిటల్ పోలీస్ రక్తం దానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. పేషెంట్ కుటుంబ సభ్యులు హాస్పిటల్ సిబ్బంది ఎం. తిరుపతి అభినందించారు.

# తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడండి

**ఫీల్డ్ కు వెళ్ళండి.. సమస్య తెలుసుకోండి**
**పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయండి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం**
**అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష**





కరీంనగర్, మార్చి 27, (ప్రజాజ్యోతి): అసలే వేసవి కాలం.. గ్రామాలకు వెళ్ళండి.. ప్రజలతో మమేకమై.. తాగునీటి సమస్యలు తెలుసుకోండి.. ఎక్కడ ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోండి.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తాగునీటి సరఫరాపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలతో పాటు పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి 210 అత్యవసర పనులు చేపట్టేందుకు వివిధ గ్రాంట్ల కింద రూ.5.08 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో చేపట్టిన బోర్ వెల్స్, పంపుసెట్లు మిగతా అత్యవసర మరమత్తు పనులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి రోజు గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని పేర్కొన్నారు. గ్రామ వారీగా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. ఎల్ఎం డీ రిజర్వాయర్ లో రోజురోజుకు నీటి నిల్వలు తగ్గుతున్నాయని, ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతు న్నాయని పేర్కొన్నారు. పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధా చేయవద్దని సూచించారు. అధికారులు ఎలాంటి ఆటంకాలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను విజిట్ చేయాలని సూచించారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ అంజన్ రావు, మిషన్ భగీరథ ఈఈ రామ్ కుమార్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మాదిగలకే ఎంపీ టికెట్ కేటాయించాలి

**పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి విషయంలో**
**కాంగ్రెస్ పునరాలోచన చేయ్యాలి**
**లేకుంటే ఉద్యమంతోనే**
**తాడో పేడో తెల్చుకుంటాం**
**మాదిగ శక్తి వ్యవస్థాపకులు**
**బొంకూరి సురేందర్ సన్ని.**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 27: పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ పార్టీ మార్చి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ (సన్ని) డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మాదిగ దండోరా, మాదిగ జేఏసీ, మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఈ నెల 28 న తలపెట్టిన చలో ఏఐసిసి ఆఫీస్, న్యూ ఢిల్లీ ప్రోగ్రాం కు పెద్దపల్లి జిల్లా నుండి మాదిగ సంఘాల నాయకులు మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ (సన్ని) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తూ కేవలం ఒకే కుటుంబానికి చెందిన వారికే రాజకీయంగా అవకాశాలు ఇవ్వడమంటే యావత్తు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చారని అలాంటి మాదిగలను నేడు రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని అన్నారు. తాడో పేడో తేల్చుకోవడానికి ఢిల్లీ కి బయలు దేరామని ఏఐసిసి కార్యాలయం ముందు మాయొక్క గొంతును వినిపిస్తామని తప్ప కుండా అభ్యర్థిని మార్చే వరకు మాపోరాటం ఆగదని బొంకూరి సురేందర్ సన్ని హెచ్చరించారు.

# బతుకమ్మ చీరల బకాయిలపై బిఆర్ఎస్

**నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం**
**కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు**
**చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల, మార్చి 27, (ప్రజాజ్యోతి): ఖజానా ఖాళీ చేసి 6 లక్షల కోట్లకు పైచిలుకు అప్పుగా చూపించిన ప్రభుత్వం నేత కార్మికుల గురించి, బతుకమ్మ చీరల బకాయిల గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు మహేందర్ రెడ్డిలు పలుమార్లు చేనేత జోలి శాఖ మంత్రి తో చర్చలు జరిపారని, బతుకమ్మ చీరలకు రావలసిన బకాయిలను కూడా ఇప్పించే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఆసాములను, యజమానులను రెచ్చగొట్టి ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 110 రోజులే అవుతుందని, ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే బతుకమ్మ చీరల బకాయిలు చెల్లిస్తామని దీనికి కార్మికులు ఆసాములు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, కల్లూరి చందన,గోనె ఎల్లప్ప, కుడిక్యాల రవి, వేముల రవి, మ్యాన ప్రసాద్, గోలి వెంకటరమణ, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




# నీటి వృధాను అరికట్టాలి

**సామాజిక కార్యకర్త నలబాల వేణుగోపాల్**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : అసలే వేసవికాలం, పైగా నీటి కొరత నెలకొన్న తరుణంలో కొందరు నీటిని వృధా చేస్తూ.. తాగునీటి ఎద్దడికీ కారకులవుతున్నారని, తక్షణమే నీటి వృధాను ప్రజలు స్వచ్ఛందంగా అరికట్టాలని సామాజిక కార్యకర్త నలబాల వేణుగోపాల్ సూచించారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించక వర్షాలు తక్కువ పడడం కారణంగా నీటి ఎద్దడి నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఎంతో ముందు చూపుతో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా పట్టణంలో, గ్రామాలలో ఇంటింటికి పైపు లైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించగా కొందరు మిషన్ భగీరథ నీరును పట్టించుకోకుండా పైపులను వృధాగా వదిలేస్తుండడంతో నీరు వృధాగా పోతుందని, అలాగే వాకిళ్ళు మోటార్ పైపులతో పడుతూ నీళ్లను వృధా చేస్తూ తాగునీటి కొరత సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్క రాష్ట్రలైన కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో నీటి ఎద్దడి నెలకొని అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా చూసి కూడా ఇక్కడి ప్రజలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రానంత వరకు నీటి వృధా జరుగుతూనే ఉంటుందని ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తాగునీటి ఎద్దడి పూర్తిస్థాయిలో రాకముందే మేలుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ నీటి వృధాను అరికట్టాలని వేణుగోపాల్ సూచించారు. అధికారులు సైతం ప్రజలకు నీటి వృధాపై అవగాహన కల్పించి, తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ సూచించారు.

